ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 17 జనవరి , 2026 | పేజీలు :06

## నాణ్యత విషయంలో రాజీ ప్రసక్తే లేదు



వివరాలు మెయిన్‌లో...

# మోడల్ గ్రామంగా 'రుద్రంగి'ని తీర్చిదిద్దుతాం

నూతన ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇంటిగ్రేటెడ్ భవనం నిర్మిస్తాం* ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
రుద్రంగిలో ఎంఆర్ సి భవనం ప్రారంభం* కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి హాజరైన ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్




**ప్రజాపక్షం/ రుద్రంగి/వేములవాడ:** రుద్రంగిని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. రుద్రంగి మండల కేంద్రంలో సర్వ శిక్ష నిధులు రూపాయలు 48. 60 లక్షల నిధులతో మండల రిసోర్స్ భవనం (ఎంఆర్సీ) నిర్మించగా, శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంబించారు. అనంతరం గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో 21 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడాతు రుద్రంగిలో పలు ప్రభుత్వ కార్యాలయాల కోసం ఇంటిగ్రేటెడ్ భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. స్థానికుల కోరిక మేరకు క్రీడల కోసం మైదానం ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలోని యువత, విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి, ఉపాధి పొందేందుకు శిక్షణ అందించే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కోసం నలబైరెండు కోట్లు మంజూరు చేసిందని, టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలోనే పనులు మొదలు పెడుతామని తెలిపారు. టాటా కంపెనీ సహకారం, భాగస్వామ్యంతో దీనిలో మొత్తం ఆరు కోర్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో గోదాం నిర్మాణానికి స్థలం గుర్తిసున్నామని, దాని పనులు ప్రారంభిస్తామని చెప్పారు. వేములవాడ నియోజకవర్గంలో రుద్రంగి రెండో అతి పెద్ద గ్రామమని తెలిపారు. విశాలమైన రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తున్నామన్నారు.సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు నిర్వాసితులకు త్వరలో పరిహారం పంపిణీచేస్తామని ప్రకటించారు. ప్రభుత్వ భూములను ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగిస్తామని, కబ్జాలో ఉన్న భూమి లేని అర్హులైన నిరుపేదల భూములు తీసుకోమని స్పష్టం చేసారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి నియోజకవర్గానికి త్వరలోనే సాగు నీటిని విడుదల చేయిస్తానని తెలిపారు. 132/33 సబ్ స్టేషన్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. ఐదు కోట్ల పైచిలుకు నిధులతోసిసి రోడ్లు నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఇందిర చౌక్ నుంచి కుక్కల గండి వరకు నాలుగు కోట్ల యాభై ఏడు లక్షలతో బిటి రోడ్డు నిర్మాణం, రుద్రంగి నుంచి దసరా నాయక్ తండా అప్రోచ్ సిసి రోడ్డు హై లెవల్ బ్రిడ్జి రెండు కోట్లు యాభై లక్షలతో రోడ్డు నిధులు మంజూరు అయ్యాయని పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని వివరించారు. యాభై ఏళ్లుగా రుద్రంగి గ్రామస్థులు ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి కి ఒక కోటి యాభై లక్షల రూపాయలు మంజూరు చేసి ముప్పై పడుకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టామని తెలిపారు. రుద్రంగి నుండి రామకృష్ణ పూర్ పల్లెకు వెళ్ళాలంటే ఎన్నో కష్టాలు పడేవారని, తానూ గెలిచిన 6 నెలల్లో అరవై రెండు లక్షలతో కల్వర్టు నిర్మాణం పూర్తి చేశానని పేర్కొన్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు ఒక కోటి యాభై లక్షల రూపాయలతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టామని, రుద్రంగి గ్రామంలో ప్రధాన రహదారి పై ఇరువైపులా రెండు కోట్లతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని, నూతన పోలిస్ స్టేషన్ నిర్మాణం కోసం 2 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడించారు. రైతులు అంగీకరిస్తే వారికి నష్ట పరిహారం చెల్లించి అచ్చయ్య కుంట లో,నగరాం చెరువును నీటితో నింపుతామని స్పష్టం చేసారు.

**భవనంతో సమావేశాలకు ఉపయోగం**

రుద్రంగిలో మండల రిసోర్స్ భవనం (ఎంఆర్సీ) అందుబాటులోకి రావడంతో విద్యాభివృద్ధి సమావేశాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లితండ్రుల సమావేశాలు నిర్వహించవచ్చని వివరించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయ భవనాల కోసం ఇంటి గ్రతేడ్ భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,మార్కెట్ కమిటి చైర్మెన్ చేలుకల తిరుపతి, వేములవాడ ఆర్‌డిఓ రాదాభాయి, డీఈఓ వినోద్ కుమార్, టిజిఈడబ్ల్యూ ఐడిసిఈఈ అశోక్ కుమార్, డిఇ సత్యనారాయణ,తహసీల్దార్‌పుష్పలత,ఎంపిడిఒనటరాజ్‌తదితరులు పాల్గొన్నారు.

# రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఆదిలాబాద్:**రైతు అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోరజ్ మండలం హాతిగట్ గ్రామంలోని చనాకకోరాట పంప్‌హౌస్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డిలతో కలిసి బటన్ నొక్కి ప్రారంభించి, లోయర్ పెన్ గంగ ప్రాజెక్టు ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, రైతు అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆదిలాబాద్ అడవుల జిల్లా వర్షాధార వ్యవసాయ సాగు చేస్తుందని, ప్రజల తాగునీరు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ప్రజల సుదీర్ఘ స్వప్నం పెన్‌గంగ ప్రాజెక్టును సాకారం చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం 1 వేయి 891 కోట్ల రూపాయల వ్యయంతో పరిపాలన అనుమతులు మంజూరు చేయగా 5.12 టి.ఎం.సి లా నీటిని వినియోగించుకునే విధంగా చనాక కొరాటా బ్యారేజీతో పాటు పెన్‌గంగ ప్రాజెక్టు రూపకల్పన చేయబడిందని, ఈ ప్రాజెక్టు ద్వారా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ రూరల్, భీంపూర్, జైనథ్, బేల మండలాలలోని 89గ్రామాలలో 51 వేల ఎకరాలకు సాగునీరు, ఈ ప్రాంతాల ప్రజలకు తాగు నీరు అందించే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఆయకట్టుకు నీటిని అందించేందుకు డి14 నుండి డి19 గల ఉప కాలువల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ప్రాజెక్టులు భాగంగా నీటిని నిల్వ చేసేందుకు పిప్పలకోటి బ్యాలెన్సింగ్ జలాశయం నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. చనాకకొరాట బ్యారేజ్‌కు అనుబంధంగా ప్రధాన కాలువ, మోటర్లతో పంపు హౌస్ పనులు కొనసాగుతున్నాయని, తాంసి, భీంపూర్ మండలాలలోని 15 గ్రామాలలో గల 13 వేల 500 ఎకరాల నూతన ఆయకట్టును వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు 368 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

6 లో

5 లక్షల మంది కార్యకర్తలతో భారీ బహిరంగ సభ

### ఖనిలో జనసేవాదళ్ శిక్షణ శిబిరం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే ఎర్రసైన్యం కవాతుకు గోదావరిఖని లో జనసేవ దళ్ శిక్షణ శిబిరాన్ని స్థానిక భాస్కరరావు భవన్ లో శుక్రవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో ఆవిర్భవించిన అనంతరం దేశంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై మహిళలకు రక్షణ లేకపోవడంపై ఒక దృఢమైన రక్షణ కవచంగా భారతదేశానికి ఎర్రసైన్యం ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధంగా జన సేవాదళ్ ను అప్పటి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు గారు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జనసేన శిక్షణలో పాల్గొనే ప్రతి కార్యకర్త సమాజంలో జరిగే చెడుకు వ్యతిరేకంగా పోరాడే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, భారతదేశంలో నైతికంగా దృఢమైన సంఘం జనసేవ దళ్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఐదు లక్షల మంది కార్యకర్తలతో భారీ బహిరంగ సభను ఖమ్మంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభకు ఈ శిక్షణ తీసుకున్న కార్యకర్తలంతా హాజరై ఎర్రసైన్యం కవాతులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ జనసేవా దల్ శిక్షణ శిబిరంలో రాష్ట్ర ఇన్స్ట్రక్టర్ గోసిక మోహన్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కామ్రేడ్ కె కనకరాజ్, నాయకులు మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ,శనిగరపు చంద్రశేఖర్,మార్కాపురి సూర్య,రేణుకుంట్ల ప్రీతం, రంగు శీను, మాన స్ కుమార్, నవీన్, శివ సుధీర్, సాగర్, బండారి సదానందం, సురేష్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.



# తేనెటీగలను తోటలలో పెంచడంతో ఫలదీకరణ, అధిక ఆదాయం

## జగిత్యాల జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మరియు మల్యాల మండలలో జగిత్యాల జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మామిడి తోటలను శుక్రవారం సందర్శించారు.

అధిక పూత వచ్చిన తోటలలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉండడం ఉత్తమం జిల్లా ఉద్యాన అధికారి : జగిత్యాల జిల్లాలో దాదాపు 90 శాతం తోటలలో పూత రావడం జరిగింది అని తెలిపారు. చలి తీవ్రత కొంత తగ్గడం వలన పూత మొత్తం విచ్చుకుని తెల్ల పూత దశకు చేరుకుందని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు. చాలా మంది రైతులు పూత రావడం జరిగింది అని తెలుపుతూ పలధికరణ చెందడం లేదని దిగులు చెందుతున్నారు. కాబట్టి రైతులు ఓపికతో ఎదురు చూడకుండా తోటలలో తేనెటీగల పెంపకం చేపట్టడం ద్వారా అధిక మొత్తంలో పలధికరణ పొందవచ్చు జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ తెలిపారు. రైతులు ఇది వరకే తేనె మంచు పురుగు నివారణ కొరకు సస్యరక్షణ చర్యలు చేపట్టడం జరిగింది. కావున గతంతో పోలిస్తే ఈ సంవత్సరం తేనె మంచు పురుగు ఉధృతి తక్కువగా ఉందని ఈ సమయంలో ఎలాంటి పురుగుల మందులు స్ప్రే చేయకూడదని తెలుపుతూ స్ప్రే చేసినచో పూత రాలిపోయే అవకాశం ఉందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తెలిపారు. పూత తక్కువ వచ్చిన తోటలలో పలదీకరణ కొరకు స్ప్రే చేయాలనుకుంటే పొటాషియం నైట్రేట్ & బోరాన్ కలిపి తక్కువ ప్రెషర్ తో లేదా పొగ రూపంలో స్ప్రే చేసుకోవాలి అని జగిత్యాల జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. వీలు అయినంత వరకు అధిక పూత వచ్చిన తోటలలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉండడం ఉత్తమం అని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు.

**తేనెటీగలను తోటలలో పెంచడంతో ఫలదీకరణ, అధిక ఆదాయం లభిస్తుంది :** అదేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా తేనెటీగల పెంపకం కొరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ అన్నారు. తేనెటీగలు తోటలలో పెంచుకోవడం వలన అధిక మొత్తంలో పలదీకరణ చెందడంతో పాటు రైతులకు తేనె ద్వారా అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. వీటికి గాను తేనెటీగలు సరఫరా చేసే కంపెనీలు, తేనె కొనుగోలు చేసే కంపెనీలు అందుబాటులో ఉన్నాయి అని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు. ఈ పథకంలో ఒక్కో రైతుకు గరిష్టంగా 50 పెట్టెలు మరియు తేనేటిగలపై 1,20,000/ వరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తెలిపారు. దీనితో పాటు మామిడి కాయలపై తేనె మంచు పురుగు, దోమ, తామర పురుగులు, సొన కారుట, మసి మరియు మంగు తెగులు నివారణకు 50% రాయితీ పై ఫ్రూట్ కవర్లు సరఫరా చేస్తున్నామని జిల్లా ఉద్యాన అధికారి తెలిపారు. ఒక్కో ఫ్రూట్ కవర్ ధర 2/ ఉంటుందని రైతులు కావలసినన్ని కవర్లు కొనుగోలు చేసుకొని దరఖాస్తుతో పాటు బిల్ సమర్పించినచో ఒక్కో ఫ్రూట్ కవర్ కు గాను రూ 1/ చొప్పున రైతు ఖాతాలో జమచేయబడునని అధికారి శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని రైతులు అందరూ ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని అధిక మరియు నాణ్యమైన దిగుబడి పొందవచ్చు అని జగిత్యాల జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ అనిల్ కుమార్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.




# సిఎం కప్ టార్చ్ ర్యాలీ

## జెండా ఊపి ప్రారంభించిన తహసీల్దార్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో శుక్రవారం సీఎం కప్ టార్చ్ ర్యాలీని తహసిల్దార్ బి.ఎస్.ఎస్. వరప్రసాద్, మండల విద్యాధికారి బండారి మధు తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోని యువత ఈ సీఎం కప్ లో పాల్గొని ఆటల్లో రాణించాలని సూచించారు. సీఎం కప్ గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ఉంటుందని తెలిపారు. ఈ సీఎం కప్ లో పాల్గొనేవారు ముందుగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎం ఈ ఓ తెలిపారు.ఈ ర్యాలీలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజన్న ,సిఆర్పిలు రవీందర్,రాజేందర్, ఎమ్మార్సీ సిబ్బంది, వివిధ పాఠశాలలోని వ్యాయా మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీత పని వారల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



పంజాల శ్రీనివాస్

**ప్రజాపక్షం/కరీంనగర్:**తెలంగాణ రాష్ట్ర గీతాపని వారాల సంఘం క్యాలెండర్ ను కరీంనగర్ లోని బద్ద ఎల్లారెడ్డి భవన్లో శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గీత పని వారల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషదాయకమని ఇది గీత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దున్నేవాడికి భూమి అనే నినాదానికి ఎంత ప్రాధాన్యత ఉన్నదో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం నినదించిన ‹గీసేవాడిదే చెట్టు అనే నినాదానికి అంతే ప్రాధాన్యత ఉన్నదని, ఇప్పటికీ ప్రజల మనసులో ఉండిపోయిందని గుర్తు చేశారు. బొమ్మగాని ధర్మభిక్షం తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గీత పనివారల సంఘాన్ని విస్తరించారని, అనేక ఉద్యమాలను చేపట్టారని తద్వారా అనేక హక్కులను సాధించారని గుర్తు చేశారు. నీరా శీతలపానీ యంగా మారాలన్న బొమ్మగాని ధర్మభిక్షం కోరిక అమలులోనికి వచ్చినప్పటికీ, మరింత క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సి ఉందన్నారు. ఈ సంఘం సహకార సంఘాల ఏర్పాటును, ఎక్స్ గ్రేషియాను చెల్లించడాన్ని సాధించిందన్నారు. ధర్మభిక్షం ఆశయాల అమలుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దీంతోపాటు గీత పరివారల సంఘం రానున్న కాలంలో పేద వర్గాల కుటుంబాలను ఆదుకోవడానికి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలపట్ల రాజు గౌడ్, కార్యవర్గ సభ్యులు పైడిపల్లి రాజు గౌడ్, బుర్ర చంద్రశేఖర్ గౌడ్, బిసినేత కటికరెడ్డి బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎర్దండి గ్రామంలో అరైవ్,అలైవ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమం




**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో శుక్రవారం అరైవ్,అలైవ్ రోడ్డు సేఫ్టీ ప్రచార కార్యక్రమాన్ని ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలతో ప్రాణ నష్టం జరగకుండా రోడ్డు భద్రత నియమాలపై ఎస్ ఐ అనిల్ కుమార్ గ్రామ ప్రజలకు, యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు,పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ నాయకుల భారీగా చేరికలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కార్పోరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిని ప్రజలంతా బొందపెట్టుడు ఖాయమని తేలిపోయిందని, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రి శక్తిని పెంచుదామని పిలుపనిచ్చారు. శుక్రవారం కొత్తపల్లి వెలిచాల ప్రజాకార్యాలయంలో వెలిచాల రాజేందర్‌రావు సమక్షంలో రేకుర్తి నుంచి బిఆర్ఎస్ నాయకుడు నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి రాజేందర్‌రావు కండువాలు కప్పారు. ఈ సంధర్భంగా వెలిచాల మాట్లాడుతూ రేకుర్తి డివిజన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ఐదారు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందని తెలిపారు. నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అభినందనీయమని చెప్పారు. కలిసికట్టుగా అందరూ కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డ శక్తిని పెంచుతామని పేర్కొన్నారు. దీంతోపాటు కరీంనగర్ కావాల్సిన ఫండ్స్ సౌకర్యాలు తెచ్చుకుందామని తెలిపారు. సీఎం ప్రత్యేకంగా కలిసి మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నందెల్లి ప్రకాష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జగపతిరావు తనయుడు వెలిచాల రాజేందర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ బలోపేతం అవుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజేందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ నగరపాలకసంస్థపై జెండా ఎగురవేయడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు.

# ఎన్ఎఫ్‌బిఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకమైన (ఎన్ ఎఫ్ బి ఎస్) పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బిఎస్ఎస్ వరప్రసాద్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దారిద్యరేఖకు దిగువన ఉండి కుటుంబ పెద్ద మరణించినచో మరణించిన నాటి నుండి రెండేళ్లలోపు ఆ కుటుంబంలోని సభ్యులు దరఖాస్తు చేసుకున్నట్లయితే కేంద్రం నుండి 20వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయబడుతుందని తహసిల్దార్ తెలిపారు. మరణ ధ్రువీకరణ పత్రం తోపాటు ఆధార్ కార్డు, లబ్ధిదారుడి ఆధార్ కార్డు తోపాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, రేషన్ కార్డు, లబ్ధిదారుడి బ్యాంకు పాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రలతో మీ సేవలో దరఖాస్తు చేసుకొని తహసిల్దార్ కార్యాలయంలో హార్డ్ కాపీని అందజేయాలని తహసిల్దార్ వరప్రసాద్ సూచించారు.

# బీద, మధ్యతరగతి ప్రజలకు సిఎం సహాయ నిధి ఆర్థిక భరోసా

## జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 8 వేల రూపాయల విలువ గల చెక్కులను జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. అలాగే జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన మహంకాళి అశ్విని మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని కలవగ వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సీఎం సహాయ నిధి ద్వారా శస్త్ర చికిత్సకు 3 లక్షల ఎల్.ఓ.సి అశ్వినీకి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల పట్టణానికి అత్యధిక నిధులు మంజూరు చేయటం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ బ్యాంక్ నుండి అత్యధిక నిధులు 62.5 కోట్లు జగిత్యాలకు మంజూరు అయ్యాయని మొత్తం 8 ప్యాకేజీలలో ఒక ప్యాకేజీ టెండర్ సైతం పిలిచారనీ ఎమ్మెల్యే అన్నారు. 230 పడకల ఆసుపత్రి 204 కోట్లతో మంజూరు అయింది అని అతి త్వరలో మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ భూమిపూజ చేస్తారు అని ఎమ్మెల్యే అన్నారు. 50 పథకాలతో క్రిటికల్ కేర్ యూనిట్ పూర్తి అయింది త్వరలో ప్రారంభం అవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. పట్టణం అన్ని వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఆర్థిక భరోసాను అందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్యను పెంచి, ప్రైవేట్ ఆసుపత్రిలలో గుండె చికిత్సలు సైతం పేదలకు ఉచితంగా అందిస్తున్నాం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్య వైద్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్యే బలపరిచే అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మ ణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎల్లారెడ్డి, బాలే శంకర్, తాజా మాజీ కౌన్సిలర్లులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి ద్విచక్ర వాహనాలు అందజేత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన ఉప్పు వెంకటేశ్ ఒక కాలు పూర్తిగా లేకపోవడంతో వికలాంగుడిగా చిన్నప్పటి నుంచి కష్టపడుతున్నాడు. వెంకటేష్ కి భార్య పిల్లలు ఉన్నారు.వెంకటేష్ వికలాంగుడు కావడంతో ఎటు వెళ్ళాలన్న చాలా ఇబ్బంది పడేవాడని అతని దయనీయ పరిస్థితిని చూసిన కల్లెడ గ్రామ మాజీ ఎంపిటిసి పరశురామ్, అంబారిపేట్ గ్రామ సర్పంచ్ గంగాధర్ ప్రత్యేక చొరవ తీసుకొని వెంకటేశ్ కి ప్రభుత్వం ద్వారా మంజూరైనద్విచక్రవాహనాన్ని శుక్రవారం అందజేయడంతో వెంకటేష్ ఆనందానికి అవధులు లేవు అని తనకు ద్విచక్ర వాహనం మంజూరుకు కృషి చేసిన జగిత్యాల ప్రజాప్రతినిధులు, నాయకులు పరశురామ్, గంగాధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుండంపల్లిలో వారసంత ప్రారంభం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో ప్రజా సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వారసంత ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామస్తులతో కలిసి వారసంతాను ప్రారంభించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే వారసంతాను గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, ఉప సర్పంచ్ గంగాధర్ వార్డు సభ్యులు రమేష్ శ్రీను, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు విజయ్ ,అనిల్ ,మల్లేష్ ,నరేష్, సాగర్, రవి ,కొండయ్య ,గ్రామస్తులున్నారు.

## సంక్రాంతి సంబరాలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబురాలలో భాగంగా ముగ్గుల పోటీలు, వాలీ బాల్ పోటీలు నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా ఆయా పోటీలలో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో వాలీ బాల్ క్రీడా పోటీలు నిర్వహించినట్లు సంఘం అధ్యక్షులు బూస లింగయ్య అన్నారు. ముగ్గుల పోటీలలో 89 మంది మహిళలు ముగ్గులు వేయగా ప్రథమ బహుమతి కొలకాని పద్మ, ద్వితీయ బహుమతి కాళ్ళ మౌనిక, తృతీయ బహుమతి బోనాల మానస లు గెలుపొందగా వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సిరవేణి రవి, మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ గౌడ్, సంఘం అధ్యక్షులు లింగయ్య, సెక్రటరి మల్లేశం, డైరెక్టర్లు తదితరులున్నారు.

## ప్రతి వ్యక్తీ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :**ఏదైనా పనిమీద వాహనదారుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి సురక్షితంగా ప్రాణంతో గమ్యస్థానానికి చేరుకోవడం లేదా తిరిగి ఇంటికి చేరుకోవాలి అనేది ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన అరైవ్..అలైవ్కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు, పెద్దపల్లి డిసిపి బి. రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి పురపాలక సంఘంలోని ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి,కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి అని సూచించారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని డీసీపీ వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.అరైవ్..అలైవ్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని డిసిపి పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో పెద్దపల్లి ఎసిపి జి. కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, పెద్దపల్లి సిఐ, కె. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ, బి.అనిల్ కుమార్, పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ , పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



**ప్రజాపక్షం / వేములవాడ :** రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ పై వ్యాఖ్యలు చేసిన నిట్టూరి సతీష్ శర్మ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, రాష్ట్ర అధ్యక్షునిపై ఇష్టానుసారం మాట్లాడడం సరికాదని ముందు తను నిర్వహిస్తున్న దేవాలయాలను సక్రమంగా నిర్వహిస్తూ అర్చకులతో సమైక్యంగా ఉండాలని లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ రవి కుమార్ హెచ్చరించారు. శుక్రవారం రోజున వేములవాడ మండల ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పెద్దపెల్లి ధూప దీప నైవేద్య అర్చకుడు నిట్టూరి సతీష్ శర్మ చేసిన వ్యాఖ్యలపై అధ్యక్షుడు చర్లపల్లి లక్ష్మీ కాంత్ శర్మ తీవ్రంగా ధ్వజమెత్తారు. రాష్ట్ర అధ్యక్షుడు పై చేసిన ఆరోపణలు మీ వద్ద ఆధారాలు ఉంటే నిరూపించుకోవాలని లేని పక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రచార కార్యదర్శి చర్లపల్లి సీతారాములు మాట్లాడుతూ ఆరోపణలు మానుకోవాలని, గౌరవప్రదమైన అర్చకవృత్తిలో ఉండి ఇది మీకు తగదని నిటూరి సతీష్ శర్మకు సూచించారు. ఈ కార్యక్రమంలో సనుగుల భాస్కర్, బాయి మిధున్ శర్మ, చక్రవర్తుల శ్రీనివాసచార్యులు, చర్లపల్లి సంతోష్ కుమార్, గొంగళ్ళ నాగరాజు, గొంగళ్ళ మహేశ్వర్, దాశరథి, రాజయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలకు విశేష స్పందన

### గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి



**ప్రజాపక్షం/ముత్తారం :** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ముత్తారం మండలం హరిపురం గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలను బోడ వనిత మైథిలి రిసా దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ప్రజలను ఆకర్షించే విధంగా చక్కటి ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మెంగని సమత తిరుపతి చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు విలువైన భగవద్గీత తోపాటు నగదు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలు నిర్వహించిన బోడ వనిత మైథిలి రిసా దంపతులు ప్రత్యేకంగా అభినందించారు.గ్రామంలో మొదటి సరిగా ముగ్గుల పోటీలను నిర్వహించడం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం అభినందనీయమని అన్నారు.ముగ్గులు వేసిన మహిళలకు,గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు వేసిన ముగ్గులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు. అందరూ కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవ సంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మన దేశ నాగారికత సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీ నిర్వహించిన దంపతులకు గ్రామ సర్పంచ్ శాలువలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు ఎగుర్ల జ్యోతి,ఏజ్జ లత తిరుపతి,అడ్డూరి మోహన్, చెనవేన సాయి కుమార్ తోపాటు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైనేజీలు, వీధి దీపాల లేమితో ప్రజల ఇబ్బందులు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** గత పాలకుల హయాంలో సిరిసిల్ల మునిసిపల్ పరిధిలోని 5వ వార్డులో డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ విమర్శించారు. శనివారం సుభాష్ నగర్ బీజేపీ పార్టీ 5వ వార్డ్ ఇంచార్జ్ దూడం నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి దుమాల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నాయకులు ఎన్నికల సమయానికే ప్రజల వద్దకు వస్తారని, మిగతా కాలంలో ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలుగా ఇతర పార్టీలకు అవకాశం ఇచ్చారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. బిజెపి నాయకులు పదవుల కోసం కాకుండా, ప్రజల మధ్యే ఉండి సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేముల వైశాలి, ఇంజపురం మురళి, దేవరాజ్, గాలి శ్రీనివాస్, ప్రతాప్,నరసయ్య, అభి, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలతో సంస్కృతి, సంప్రదాయాలు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని రామగుండం మండలం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, సినీ నటుడు పుష్ప సినిమా ఫేమ్ కేశవ పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను వారు అందజేశారు. నేటి సెల్ ఫోన్ యుగంలో పండగులు, ఉత్సవాల సమయంలో సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకునేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం సంతోషకరమని నిర్వాహకులను ముఖ్య అతిథులు అభినందించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా రంగవల్లులు వేయడం అందరిని ఆకట్టుకున్నది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంత రాయం

**ప్రజాపక్షం/ మల్యాల:**జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపెల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ లో సాధారణ మరమ్మత్తులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరా శని వారం మధ్యాహ్నం 03:00 గంటల నుండి సాయంత్రం 04:30 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు మల్యాల ట్రాన్స్కో ఏఈ దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.దీని వలన తాటిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో తాటిపల్లి, లంబాడిపల్లి గ్రామాల వినియోగదారులకు వ్యవసాయబావులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వివరించారు. ఈ విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**ప్రజాపక్షం/మల్యాల:**చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రాయికల్ గ్రామానికి చెందిన పస్తం అర్జున్ అనే యువకుడు కొన్ని సంవత్సరాల క్రితం కొండగట్టు కు బతుకుతెరువు కోసం వచ్చి జీవిస్తున్నాడు.ఈ క్రమంలో గత ఏడాది 31 వ తేదీన అతిగా మద్యం సేవించి మద్యం మత్తులో తన ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా తన గుడిసె ముందు ఉన్న విద్యుత్ సిమెంట్ పోల్ కు గుద్దుకొని cc రోడ్ పై పడి స్పృహకోల్పోగా అర్జున్ తమ్ముడు అతనిని రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు మెరుగైన చికిత్స కోసం అతన్ని జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ కి అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు ఎమ్‌జిఎమ్‌వరంగల్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతు శుక్రవారం మృతి చెందాడు.మృతుడి తమ్ముడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ వివరించారు.

## సంక్రాంతి సందర్భంగా యువకులకు క్రికెట్ పోటీలు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ 14 వార్డులో శాంతినగర్ యువకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మాజీ కౌన్సిలర్ వెంగళ లక్ష్మీ నర్సయ్య ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన జట్టులకు మొదటి బహుమతిగా ట్రోఫీ 11,116/ నగదు, రెండవ బహుమతిగా ట్రోఫీ 5,016/ నగదును అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ వెంగళ లక్ష్మీ నర్సయ్య, మడుపు శ్రీదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోకల శ్రీనివాస్, సిపిఎం నాయకులు సోమిశెట్టి దశరథం, చింతకుంట మల్లేశం వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రేమ వాహిని రథోత్సవం



**ప్రజాపక్షం / దండేపల్లి :** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్త రథయాత్రలో భాగంగా చేపట్టిన ప్రేమ వాహిని రథోత్సవం శుక్రవారం దండేపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సత్యసాయి బాబా భక్తులు స్వామి వారి రథానికి బ్యాండ్ మేళాలు, దప్పుచప్పులు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రం లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కళాకారుల నృత్యాలు, సాయిప్రవచనాలు భక్తులను అలరించాయి. అనంతరం భక్తులు స్వామి రథాన్ని దర్శించుకోగా వారికి సాయి విభూది, ప్రసాదం పంపిణీ చేశారు.సత్య సాయి భజన మండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫాతిమా కాన్వెంట్ పాఠశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ పాఠశాలలో శుక్రవారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 30 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటి వివిధ స్థాయిల బెల్ట్‌లను సాధించారు. మాస్టర్ ఎం. దేవయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షలకు కాగజ్ నగర్ సిఐ ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రేడింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బెల్టులు, అవార్డులను అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, యోగా, కరాటే వంటి శారీరక శిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. దీని వల్ల క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఫ్లవరీ, ఆర్మీ రిటైర్డ్ అధికారి శివ కుమార్, గ్రాండ్ మాస్టర్ వి రవి, మాస్టర్ రాజుపాల్గొన్నారు.

## కాసిపేట మండలంలో నేడు విద్యుత్ నిలిపివేత

**ప్రజాపక్షం / కాసిపేట :** కాసిపేట మండలంలోని అన్ని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 132 కెవి బెల్లంపల్లి సబ్‌స్టేషన్‌లోని 33 కెవి కొండాపూర్ ఫీడర్‌పై అత్యవసర మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు రెండు గంటల పాటు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని, అవసరమైన జాగ్రత్తలు ముందుగానే తీసుకోవాలని డివిజనల్ ఇంజనీర్ రాజేశం, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ సూచించారు.

# అవార్డు అందుకున్న మేకల మారుతి

**ప్రజాపక్షం/రామగిరి :** లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్–8 ఆధ్వర్యంలో బొంతకుంటపల్లి లోని ఫోటో ఫామ్ – విజయ ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి హోస్ట్ క్లబ్‌గా రీజియన్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రీజియన్ చైర్‌పర్సన్ లయన్ రేకులపల్లి శశాంక అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ "ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్" అంశంపై లయన్స్ కుటుంబాలు మరియు పిల్లల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించి,పిల్లలను ఇతరులతో పోల్చకూడదని, విలువలు నేర్పాలని, భోజనం సమయంలో టీవీ చూడకూడదని, బెడ్‌రూమ్‌లో సెల్‌ఫోన్ వాడకూడదని సూచించారు.అనంతరం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ 114 సేవా కార్యక్రమాల ద్వారా సుమారు 7,000 మందికి సేవలు అందించి, రీజియన్‌లోని 7 క్లబ్బులలో రెండవ ఉత్తమ క్లబ్‌గా నిలిచి 2వ బెస్ట్ క్లబ్ ఆఫ్ ది రీజియన్ అవార్డు గెలుచుకుంది. క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్‌కు ఉత్తమ అధ్యక్షుడు, కార్యదర్శి లయన్ అబ్బు కేశవ రెడ్డికి ఉత్తమ కార్యదర్శి అవార్డులు లభించాయి.క్లబ్‌కు మొత్తం 11 కేటగిరీలలో అవార్డులు లభించాయి. వాటిలో ఉత్తమ అవసర ఆధారిత సేవా కార్యక్రమాలు, ఉత్తమ పర్యావరణ కార్యక్రమాలు, ఉత్తమ ప్రతిష్టా నిర్మాణ కార్యక్రమాలు మొదటి బహుమతులు కాగా, ఉత్తమ విజన్ కార్యక్రమాలు, ఉత్తమ బాల క్యాన్సర్ సేవా




కార్యక్రమాలు, ఉత్తమ లయన్స్ క్లబ్, ఉత్తమ క్లబ్ కార్యదర్శి రెండవ బహుమతులు సాధించాయి. అలాగే ఉత్తమ మధుమేహ శిబిరం, యువజన కార్యక్రమాలు, ఉత్తమ క్లబ్ అధ్యక్షుడు, ఉత్తమ ఆకలి నివారణ కార్యక్రమాలు మూడవ బహుమతులను ముఖ్య అధితి మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ రీజినల్ చైర్మన్ శశాంక,జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందుకున్నారుఅనంతరం క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ ఈ విజయానికి ప్రధాన కారణం క్లబ్ సభ్యులు, దాతల సహకారమేనని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల కోసం ముందుండి సేవలందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, గుండ శ్రీనివాస్, సభ్యులు మేకల గణేష్, బేరి కుమార్, జంగ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన

**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** విద్యుత్‌ను సురక్షితంగా వినియోగించినప్పుడే ప్రమాదాల నుంచి ప్రాణాలు ఆస్తులను రక్షించుకోవచ్చని విద్యుత్ శాఖ డివిజన్ ఇంజనీర్ సి నాగరాజు తెలిపారు. సిర్పూర్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం నిర్వహించిన గృహజ్యోతి విద్యుత్ వినియోగదారుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి వినియోగదారు తప్పనిసరిగా విద్యుత్ భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి తరపున గ్రీటింగ్ కార్డులను గృహజ్యోతి వినియోగదారులకు అందజేస్తూ విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇళ్లలో తడి చేతులతో స్విచ్‌లు ప్లగ్‌లు తాకకూడదని పాత దెబ్బతిన్న వైర్లను వెంటనే మార్చుకోవాలని సూచించారు. అనధికార కనెక్షన్లకు దూరంగా ఉండాలని కోరారు. విద్యుత్ సమస్యలు ఎదురైతే ఆలస్యం చేయకుండా అధికా



రులను సంప్రదించాలని వినియోగదారులు తెలిపిన సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అసిస్టెంట్ ఇంజనీర్ జగన్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ జగన్మోహన్, లైన్ ఇన్స్పెక్టర్ అశోక్ విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోస్నీ గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం కోస్నీ గ్రామంలో మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ రావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం అష్టైశ్వర్యాలు నింపాలని కోరుకున్నారు. మాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎస్‌టి హోదా అత్యవసరమని ఆయన తెలిపారు. గత 30 ఏళ్లుగా ఈ హోదా కోసం పోరాటం జరుగుతోందని, అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ మాలీలకు



ఎస్‌టి హోదా కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు వివరించారు. ప్రస్తుతం ఈ అంశం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని ఎస్‌టి హోదా సాధించడమే మాలి సమాజం లక్ష్యమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో చేపట్టే ఉద్యమాల్లో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వసాకే హనుమంతు, కొట్రంగి రాము, గ్రామ పటేల్, వార్డు సభ్యులు రవీందర్, రవి, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్‌లో చేరిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ ఎంఎల్‌ఏ కోవ లక్ష్మి సమక్షంలో బిజెపి నాయకులు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామానికి చెందిన బిజెపి ముఖ్య నాయకులు కుసం జ్యోతిరామ్, సిడం మాణిక్ రావు, ఆత్రం సుదర్శన్ పార్టీ విధి విధానాలకు ఆకర్షితులై శుక్రవారం ఎంఎల్‌ఏ నివాసంలో బిఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎంఎల్‌ఏ కోవ లక్ష్మి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలపై ఎంఎల్‌ఏ చూపే అభిమానం, నియోజకవర్గంలో ఆమె చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంఎల్‌ఏ నాయకత్వంలో పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ జైనూర్ మండల అధ్యక్షులు లాల భాయ్, ఉప సర్పంచ్ విశ్వనాధ్, కామ్రే బబ్రూవాన్, పూసం మారు పటేల్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతీ ఒక్కరి బాధ్యత

### మంథని సిఐ రాజు గౌడ్



**ప్రజాపక్షం/ముత్తారం :** రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని మంథని సిఐ రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం ముత్తారం కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో తహసీల్దార్,మండల అభివృద్ధి కార్యాలయం,బ్యాంక్,అధికారులు సిబ్బందికి రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ప్రాధాన్యత, ఫస్ట్ ఎయిడ్ వినియోగం ,డిఫెన్సివ్ డ్రైవింగ్ నిబంధనలపై అవగాహన కల్పించారు .రోడ్డు, ట్రాఫిక్ నిబంధ నలు తప్పకుండా పాటించినప్పుడే ప్రమాదాలు జరగవని అన్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు సహకరించాలన్నారు.ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్, ఏఎస్ఐ తోపాటు వివిధ కార్యాలయల సిబ్బంది పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన మహిళకు అభినందనల వెల్లువ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామానికి చెందిన ఓగులవేన వర్షిత నూతనంగా వెలువడిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కానిస్టేబుల్ ఫలితాలలో ఉత్తీర్ణులై ఉద్యోగం సాధించిది.ఓడేడ్ గ్రామం నుండి సిఐఎస్‌ఎఫ్ ఉద్యోగం సాధించిన వర్షితను గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి అభినందించి,శుభాకాంక్షలు తెలిపారు. కానిస్టేబుల్ ఉద్యోగంతోనే ఆగకుండా పై స్థాయి ఉద్యోగాలకు కూడాప్రయత్నం చేసి సాధించాలని వారిని ప్రోత్సహించారు. ఇంతటి పోటీలో కూడా నెగ్గి ఉద్యోగం సాధించిన అభ్యర్థిని తల్లిదండ్రులను అభినందించారు.గ్రామీణ ప్రాంతం నుండి ఉద్యోగం సాధించి ముత్తారం మండల యువతి యువకులు స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదువుకొని పై స్థాయికి రావాలని ఉద్యోగాలు సాధించాలని కోరారు.

## ఉద్యోగులతో నేడు హెల్మెట్ బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** ండలకేంద్రంలో శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అరైజ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, విద్యుత్తు శాఖ, ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించే వైద్యులతో పాటు వైద్యసిబ్బందితో కలిసి హెల్మెట్ ధరించి బైక్‌ర్యాలీ నిర్వహించారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, హెల్మెట్ ధరించిన వ్యక్తి ఎంతటి ప్రమాదమైనా ప్రాణాలతో బయటపడే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, అన్నిశాఖలకు చెందిన ఉద్యోగులు తదితరులతు పాల్గొన్నారు.

## నేడు నిజాంసాగర్‌లో కాగడా ర్యాలీ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలో నేడు శనివారం ఉదయం 11 గం.లకు సీఎం కప్ 2025లో భాగంగా కాగడ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని నిజాంసాగర్ మండల అభివృద్ధి అధికారి శివకృష్ణ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమవుతుందని, ఈ ర్యాలీలో ప్రజాప్రతినిదులు, ప్రభుత్వ అధికారులు, పీడీలు, పీఈటీలు, అన్ని రకాల క్రీడారంగానికి చెందిన ఆటగాళ్ళు జూనియర్, సీనియర్ అనే తేడా లేకుండా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గృహజ్యోతి పథకం కరపత్రాల పంపిణీ

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో శుక్రవారం గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు కరపత్రాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బట్టి విక్రమార్కకి బాల్కొండ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం మేజర్ డ్రైన్ నిర్మాణం

డా. పాల్వాయి హరీష్ బాబు

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణం లోని కాపువాడలో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం 1.80 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మేజర్ డ్రైన్ నిర్మించనున్నట్లు సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్ తో కలిసి ఆయన కాపువాడలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ కాపువాడ ప్రజలు నిత్యం డ్రైనేజీ సమస్యలతో సతమతమవుతున్నారని దీనిని శాశ్వతంగా పరిష్కరించేందుకు డ్రైనేజీని మసాలా మోరీకి మళ్లించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు. అనంతరం కాపువాడ ప్రజలతో కలిసి అక్కడ నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. వార్డు ప్రజల అభ్యర్థన మేరకు పనుల నాణ్యత విషయంలో కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్, కొండ తిరుపతి, చిప్పకుర్తి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు సింధం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, కొంద్ర మనోహర్ గౌడ్, శివ గౌడ్, చిప్ప రమేష్, ఆంజనేయులు గౌడ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా ఊరు పండుగ



**ప్రజాపక్షం/తానూర్ :** మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ,ఆలయ కమిటీ,ఆధ్వర్యం లో ఊరు పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం మహాలక్ష్మి ,ఆలయంలో గ్రామ సర్పంచ్ జాదవ్ సుగంధ బాయిమాధవరావు పటేల్,దంపతులు ప్రత్యేక పూజలు చేసి,అభిషేకం చేశారు. గ్రామ దేవతలకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.మధ్యాహ్నం గ్రామ దేవతలకు దప్పు,చప్పుళ్ళ,మధ్య గ్రామ ప్రధాన వీధుల గుండా మహిళలు బోనాలు ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఆలయంలో అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.బోనాలు ఊరేగింపు సందర్భంగా యువకులు నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పంగి పండరి,ఉప అధ్యక్షుడు ధర్మోడ్ రాములు,జాదవ్ గోవింద్ పటేల్,మాజీ సర్పంచ్ తాడేవార్ విట్టల్, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,మహిళలు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాల స్థావరాలపై డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ

**ప్రజాపక్షం/బోధన్:** జిల్లా సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ ఏసిపి శ్రీనివాస్ పర్యవేక్షణలో గురువారం వర్ని మండలంలోని జలాల్‌పూర్, తగిలేపల్లి, జాకోరా, కోటయ్య క్యాంప్, శ్రీనగర్, నెహ్రు నగర్, హుమ్నాపూర్ గ్రామాలలో, రుద్రూర్, కోటగిరి మండలాలలో కోడి పందాలు, జూదం చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కోడి పందాలు, పేకాట స్థావరాలపై దాడి చేయడానికి వీలుగా పోలీసులు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు. ఐదు కిలోమీటర్ల వరకు డ్రోన్ ఉపయోగించడం ద్వారా ఫోటోలు వీడియోలు రికార్డు చేసే అవకాశం ఉంటుంది. దీనిని వినియోగించుకొని మండలంలో వివిధ ప్రదేశాలలో నిర్వహిస్తున్న కోడి పందెలను, జూద కేంద్రాలపై దాడి చేయడానికి ఏర్పాటు చేశారు. అక్రమ కార్యకలాపాలు పూర్తిగా అరికట్టేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని ప్రజలు ఎవరైనా కోడి పందెలు, జూదం వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్‌లో లేదా డయల్ వంద కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# హామీల అమలులో ఎమ్మెల్యే వైఫల్యం

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

**ప్రజాపక్షం / మంచిర్యాల :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మంచిర్యాల శాసనసభ్యులు పూర్తిగా విఫలమయ్యారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఐబి చౌరస్తా నుండి ఓవర్ బ్రిడ్జి, శ్రీనివాస టాకీస్, ఆర్‌పి రోడ్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ మంచిర్యాల కార్పొరేషన్ గా మారినా పట్టణం అభివృద్ధికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. శాశ్వత డంప్ యార్డ్ ఏర్పాటు, లక్ష్మి టాకీస్‌రాజీవ్ నగర్ రైల్వే వంతెన, గోదావరిపై రెండో వంతెన నిర్మాణం వంటి కీలక హామీలను రెండేళ్లు గడిచినా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. కాలనీల్లో డ్రైనేజీ, రోడ్లు, సింగరేణి పట్టాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ అధికారులకు మెమోరాండం సమర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, రంగ శ్రీశైలం, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, ఎనగందుల కృష్ణ మూర్తి, ఆకుల అశోక్ వర్ధన్, బియ్యాల సతీష్ రావు, పురరి రాంచందర్, రాకేష్ రెన్వ, కొండవీటి తిరుమల, తూటి సరస్వతి, గద్దం స్వామి రెడ్డి, బొలిశెట్టి అశ్విన్ రెడ్డి పాల్గొన్నారు.




# గుడిపేటలో ఉత్సాహంగా సైకిల్ పోటీలు

**ప్రజాపక్షం / హాజీపూర్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేటలో సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులకు సైకిల్ రేస్ పోటీలు నిర్వహించారు. హాజీపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి సుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డు శంకర్, మండల అధ్యక్షుడు కందుల రమేష్, నాయకులు పూస్కూరు శ్రీనివాస రావు జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీలు ఆత్యంత ఉత్కంఠభరితంగా సాగాయి. విజేతలుగా నిలిచిన వారికి ఎస్ఐ కిరణ్ కుమార్, బొడ్డు శంకర్ చేతుల మీదుగా నగదు బహుమతులు, పతకాలు అందజేశారు. బాలికల విభాగంలో సాయినిఖిత, శివకారణ్య, పర్మిళ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. బాలుర విభాగంలో జాబ్రి అదనన్, రాంఅఖిల్, జబీన్ అర్మాన్ తమ విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 2 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 1,500, తృతీయ బహుమతిగా రూ. 1,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు చిన్నారుల్లో మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల రమేష్, మాజీ ఎంపిటిసి బేర పోశం, మాజీ సర్పంచ్ బేర ప్రభాకర్, నాయకులు బొడ్డు తిరుపతి, దొమ్మాటి సత్తయ్య, జితేందర్రావు, అశ్విన్రెడ్డి, జగన్మోహన్ రావు, సింగతి మురళీ పాల్గొన్నారు.

# బిజెపి ప్రవేశ పెట్టిన ప్రజావ్యతిరేక బిల్లులను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** కార్మిక,రైతు,ప్రజా,గ్రామీణ పేదలను నిరంకుశంగా అణిచివేసే,ఉపాధికి దూరం చేసే అభివృద్ధి నిరోధక బీజేపీ మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చి అమలుకు పూనుకుంటున్న ప్రజా వ్యతిరేక బిల్లులను తక్షణమే రద్దు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు)నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్ కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖానాపూర్ పట్టణం లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్కెఎం)లు ఇచ్చిన పిలుపు మేరకు 4 లేబర్ కోడ్‌లను,విద్యుత్ సవరణ బిల్లు,విత్తన బిల్లు,ఉపాధిహామీ చట్టం పథకాన్ని రద్దు చేసే బిల్లులను రద్దు చేయాలని నల్లని బంధ్ఞతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సునారికారి రాజేష్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం లో రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారాలను మోపడం అంటే ఇప్పటివరకు అమలు అవుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడంలో భాగమేనని స్పష్టం చేశారు.రైతు,వ్యవసాయ కూలీల ప్రయోజనాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకుని బీజేపీ మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలకు పూనుకున్నదని సం,లో 125 రోజులకు పెంచామని చెప్పి,వ్యవసాయ సీజన్ లో 60 రోజులు పనులను నిషేధిస్తున్నట్లు గా ఉన్నదని,మిగిలినవి 65 రోజు లేనని అన్నారు..విత్తన, విద్యుత్ బిల్లుల మూలంగా రైతులు తమకు నచ్చిన,తమ పొలాల్లో పండే విత్తనాలను ఎంచుకునే హక్కును హరించడంలో కుట్రలో భాగంగా కార్పొరేట్ సంస్థలకు విత్తనాల ఎంపిక,మోటార్ లకు మీటర్ల ను బిగించే విద్యుత్ సంస్కరణ బిల్లులను తేవడం అన్యాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న,ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు,గోనే స్వామి,కుడుదుల రాజేశ్వర్,మాన్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హాజీపూర్‌లో నేడు విద్యుత్ నిలిపివేత

**ప్రజాపక్షం /హాజీపూర్ :** హాజీపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఇ తెలిపారు. ర్యాలీగడ్పూర్, హాజీపూర్ 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాలలో అత్యవసర మరమ్మత్తులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వెల్లడించారు. దీని ప్రకారం నాగారం, ర్యాలీ, గడపూర్, చిన్న గోపాల్వార్, బాబా నగర్, దుబ్బగూడెం, ముల్కి గూడెం, పెద్ద గోపాల్వార్ గ్రామాల్లో సరఫరా ఉండదని, అలాగే హాజీపూర్, టీకనపల్లి, కర్ణమామిడి, పడతనపల్లి, రాంపూర్, దొనబండ, పెద్దంపేట్, బుద్ది పల్లి, కొండాపూర్ గ్రామాల్లో కూడా విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. మరమ్మత్తు పనుల దృష్ట్యా వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

## ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి

ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేసి వంద శాతం పూర్తి చేయాలని ఖానాపూర్ ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు ఆదేశించారు.శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మండలంలోని జీపీ కారోబార్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ ఇంటి పన్నులను పూర్తి స్థాయిలో వసూలు చేయాలన్నారు.ఇంటి పన్నులతో పాటు ఆయా గ్రామాల్లోని ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూలును వేగవంతం చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పంచాయతీ ఆపరేటర్ సాగర్,కారోబార్లు శేఖర్,వెంకటేష్,ప్రసన్న,హరీష్,మల్లేష్ తదితరులున్నారు.

## యువత క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండలం భాధన్ కుర్తి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలో వాలీ బాల్ పోటీలను సర్పంచ్ వర్షపు రోహిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ ప్రథమ బహుమతిగా ఇందుసేనకు మూడు వేల రూపాయలు,ద్వితీయ బహుమతిగా యువసేనకు 1500 రూపాయలను అందజేశారు.యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,క్రీడలు మానసిక ఉల్లాసానికి కాకుండా స్పోర్ట్స్ కోటాలంటే వాటిలో ఉద్యోగాలు సాధించే విధంగా ఉంటాయని,చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## శీతాకాలంలో 'ఫ్లూ' పట్ల అప్రమత్తంగా ఉండాలి

పల్మనాలజిస్ట్ డాక్టర్ సాయిరెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు (పల్మనాలజిస్ట్) డాక్టర్ సాయిరెడ్డి మాట్లాడారు.ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వ్యాప్తి చెందుతున్న ఫ్లూ(ఇన్ఫ్లూయెంజా) వైరస్ పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ సాయిరెడ్డి మాట్లాడుతూ..''ఫ్లూ అనేది కేవలం జలుబు మాత్రమే కాదు,ఇది వైరస్ వల్ల వచ్చే తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్, దగ్గు,తుమ్ములు లేదా వైరస్ ఉన్న వస్తువులను తాకడం ద్వారా ఇది ఒకరి నుండి ఒకరికి వేగంగా వ్యాపిస్తుంది.ముఖ్యంగా 65 ఏళ్ల పైబడిన వారు,ఐదేళ్ల లోపు పిల్లలు,గర్భిణీ స్త్రీలు,ఆస్తమా,గుండె జబ్బులు ఉన్నవారు ఈ వైరస్ బారిన పడే అవకాశం ఉంది.నిర్లక్ష్యం చేస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారి తీస్తుంది''అని హెచ్చరించారు. జ్వరం,గొంతు నొప్పి,పొడి దగ్గు,తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు.''వ్యాధి సోకిన వారు విశ్రాంతి తీసుకోవాలి,ద్రవ పదార్థాలు ఎక్కువగా తాగాలి .ముఖ్యంగా పసిపిల్లలకు తల్లి పాలు అధికంగా ఇవ్వాలి'' అని డాక్టర్ వివరించారు. మీడియా ప్రతినిధులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై అభ్యర్థుల్లో ఉత్కంఠ.. లక్కీ డ్రాలో తేలనున్న భవిష్యత్

**ప్రజాపక్షం/బోధన్:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా మున్సిపల్ రిజర్వేషన్ల ఖరారుకు అధికారులు మార్గదర్శకాలు సిద్ధం చేశారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ శనివారం (జనవరి 17) రాజకీయా పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ సమావేశం జరగనుంది. వార్డుల వారిగా ఎస్టీ, ఎస్సీ, బీసీ మహిళా రిజర్వేషన్లను ఖరారు చేసే క్రమంలో మహిళా రిజర్వేషన్లను డ్రా ఆఫ్ లాట్స్ పద్ధతిలో పార్టీ ప్రతినిధుల సమాక్షంలో ఎంపిక చేయనున్నారు. ఉదయం పది గంటలకు భీంగల్, 10.15కు ఆర్మూర్, 10.30కు బోధన్ మున్సిపాలిటీలకు ఉదయం 11గంటలకు, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి సమయాలను కేటాయించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కావాలని జిల్లా ఎన్నికల విభాగం ఆదేశాలు జారీ చేశారు. లక్కీ డ్రాల ద్వారా ఏఏ వార్డులకు ఏ రిజర్వేషన్లు వస్తాయో అని అభ్యర్థుల్లో ఉత్కంఠ మొదలైంది. తమకు అనుకూలమైన రిజర్వేషన్లు వస్తే పోటీ చేయడానికి యువకులు సైతం ఎదురు చూస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా ఛైర్మన్ స్థానాల కోసం అభ్యర్థులు పార్టీల వారీగా వేయికన్నులతో నిరీక్షిస్తున్నారు. రిజర్వేషన్ల పక్రియ పూర్తయితే కానీ అభ్యర్థుల్లోని ఉత్కంఠకు తెర తొలగిపోయే పరిస్థితులు కనబడకపోలేకపోయాయి. కొన్ని వార్డులలో జనరల్ కు బదులు మహిళా రిజర్వేషన్లు వస్తే గనుక వార్డు అభ్యర్థులు అయోమయంలో పడే పరిస్థితులు లేకపోలేవు. ఏది ఏమైనప్పటికీ గుండెల్లో గుబులు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది.




# ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాలించాలి

సబ్ కలెక్టర్ వికాస్ మహతో

**ప్రజాపక్షం/బోధన్:** ట్రాఫిక్ నియమాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ పాటించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బోధన్ పట్టణ సీఐ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో ఆరైవ్, ఆలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఏసీపీ శ్రీనివాస్ హాజరై, మున్సిపల్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. బాధ్యతయుత డ్రైవర్‌ను ప్రోత్సహించేందుకు ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించాలో వారికి అవగాహన కల్పించారు. సామూహిక బాధ్యత ద్వారానే పౌరుల భద్రత సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహసీల్దార్ విఠల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం సంకల్పం.. రైసింగ్ 'తెలంగాణ'!

ఎమ్మెల్యే మక్కన్‌సింగ్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సంకల్పంతో రాష్ట్రం నేడు రైసింగ్ తెలంగాణగా ముందుకు దూసుకువెళ్తున్నదని, రాష్ట్రాన్ని దేశంలో ఉన్న ఇతర రాష్ట్రాలతోపాటు హైదరాబాద్ నగరాన్ని సింగపూర్, యూరోప్‌లోని దేశాలకు సమానంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అన్నారు. శుక్రవారం స్థానిక వైద్య కళాశాల పక్కన ఖాళీగా ఉన్న నాలుగున్నర ఎకరాల స్థలంలో సింగరేణి ఆధ్వర్యంలో రూ.86 లక్షలతో చేపడ్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పార్క్‌కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. సింగరేణి ఆర్‌జి1 జీఎం డి.లలిత్‌కుమార్‌తో కలిసి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు ఎక్కడికి వెళ్లాలన్న కొన్ని గంటల్లో చేరుకునేలా ప్రత్యేకంగా రోడ్ మ్యాప్‌ను సీఎం రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్మిక క్షేత్రంలో నిత్యం యాంత్రీక జీవనంలో కొనసాగుతున్న కార్మికులు, వారి కుటుంబసభ్యుల ఆహ్లాదం కోసం సింగరేణి ఖాళీ స్థలంలో పార్క్‌ను ఆధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పార్క్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురానున్నట్లు తెలిపారు. ఇన్‌ఛార్జి ఎస్వోటూ జీఎం ఎల్.రమేష్, ఎఐటియుసి నాయకురాలు పద్మ, కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, దీటి బాలరాజు, ముస్తాఫా, సింగరేణి అధికారులు జితేందర్ సింగ్, వరప్రసాద్, రవీందర్‌రెడ్డి, పొలసాని శ్రీనివాస్, హనుమంతరావు, కుమారస్వామి, సాంబశివరావు, పాల్గొన్నారు.

# బాపు నగర్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం బాపునగర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రీడా పరికరాలు అందించే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సాయిబాబా ఆలయం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు నూతన సర్పంచి అనురాధ రాజశేఖర్ దంపతులను ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించే ఉద్దేశ్యంతో సర్పంచి అనురాధ రాజశేఖర్ ఆధ్వర్యంలో యువకులకు వాలీబాల్ కిట్లను అందచేశారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. సంక్రాంతి సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో అలరించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు జనవరి 26న నిర్వహించే



గణతంత్ర దినోత్సవం వేడుకల్లో బహుమతులు అందచేయనున్నట్లు సర్పంచి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి జమున, గ్రామ పంచాయతీ సెక్రెటరీ పద్మావతి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటీ లింగం, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, డ్వాక్రా గ్రూపు సభ్యులు, యువకులు రాజశేఖర్, రాము, కిషోర్, కళ్యాణ్, ధనియాల్, భాస్కర్, ప్రకాష్, శంకర్ పాల్గొన్నారు.

# ఎడపల్లిలో బిజెపి శ్రేణుల సంబరాలు

మహారాష్ట్ర విజయంతో

మిన్నంటిన ఉత్సాహం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ శివసేన కూటమీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఎడపల్లి మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. మండల శాఖ ఆద్వర్యంలో స్థానిక శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుతూ తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, స్థానిక సర్పంచి కందగట్ల రాంచందర్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన ప్రజలు బిజెపి వైపు నిలబడటం సంతోషకరమని, ఇది ప్రధాని నరేంద్ర మోదీ సమర్ధవంతమైన పాలనకు నిదర్శనమని కొనియాడారు. మొన్న కేరళలో, నేడు మహారాష్ట్రలో బిజెపి తన విజయకేతనాన్ని ఎగురవేసిందని, పార్టీ దేశ వ్యాప్తంగా అప్రతిహతంగా దూసుకుపోతుందని



అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఇదే ఊపును కొనసాగిస్తామని, రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల బిజెపి నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడుతాం

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్:** పేద బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడుతామని సిపిఐ నాయకులు అన్నారు. శుక్రవారం గుడిహత్నూర్ మండలం ముత్నూర్ మాజీ సర్పంచ్ గేడం విజయ్ ఆధ్వర్యంలో పలువురు సిపిఐలో చేరారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ విలాస్, ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో గ్రామ ప్రజల, కార్మికుల సమస్యల పరిష్కారానికి సిపిఐ అండగా నిలిచి సంక్షేమ ఫలాలు అందించే దిశగా పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ నెల జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా చలో ఖమ్మం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గాజంగుల రాజు, కల్లేపల్లి గంగయ్య, ఎస్‌కె ఉస్మాన్, మోహితే కృష్ణ, మోహితే మారుతి, రమేష్ పాల్గొన్నారు.



# హిందూ సనాతన సంరక్షకులుగా ఉండాలి

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నేటి బాలలే రేపటి పైరులని, హిందూ సనాతన సంరక్షకులుగా ఉండాలని తిమ్మాపూర్ గ్రామ సర్పంచి పుప్పల నరేష్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామ సర్పంచి నరేష్ పిల్లలకు గాలి పటాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన తెలుగింటి సంప్రదాయం సందర్భంగా గ్రామంలోని పిల్లలకు సంక్రాంతి విశిష్టతను వివరించామన్నారు. గాలి పటాలను ఎగరవేసే క్రమంలో చైనా మంజాలను ఉపయోగించవద్దని, దాని వల్ల కలిగే అనార్థాలను వివరించామన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు సర్పంచి పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఉప సర్పంచి సదానంద గౌడ్, సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**(మొదటి పేజీ తరువయి)**

లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టుకు అనుబంధంగా ప్రధాన కాలువ 47 కి.మీ. నుండి 89.90 వరకు, డిస్ట్రిబ్యూటరీ కాలువలు డి14 నుండి డి26 వరకు, పిప్పల్‌కోటి నిల్వ జలాశయం నిర్మాణం ద్వారా తాంసి, భీంపూర్, ఆదిలాబాద్, జైనథ్, బేల మండలాలలో గల 75 గ్రామాలలో 51 వేల నూతన ఆయకట్టును వృద్ధిలోకి తీసు కురావడం కొరకు 1 వేయి 227 కోటి రూపాయలు పరిపా లనాపరమైన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులకు గాను 3 వేల 313 ఎకరాల భూ సేకరణ అవసరం ఉండగా ఇప్పటివరకు 1 వేయి 545 ఎకరాల భూమి సేకరించి 117 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని తెలిపారు. ప్రధాన కాలువ నిర్మాణంలో భాగంగా 138 కట్టడాలు చేపట్టడం జరిగిందని, సాత్నాల నదిపై 1.675 కిలోమీటర్ల మేర నిర్మించిన ప్రీకాస్ట్ పోస్ట్ టెన్షన్డ్ వయాడక్ట్ కొరకు 259.81 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉపకాలవల నిర్మాణం చేపట్టి నూతన ఆయకట్టు విస్తీర్ణాన్ని పెంపొందించడంతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అంతకుముందు హెలిప్యాడ్‌కు వద్ద జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపి గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పంపుహౌస్ వద్ద పోలీసు గౌరవ వందనం స్వీకరించి, ఫోటో స్టాల్‌ను సందర్శించారు. నీటి విడుదలకు సంబంధించిన వివరాలను కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి, మంత్రులకు తెలియజేశారు. తదుపరి నాగోబా ఆలయ కమిటి సభ్యులు జాతరకు రావాలని ముఖ్యమంత్రి, మంత్రులను కలెక్టర్, ఎస్పీలతో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించి నాగోబా ప్రతిమ గల మెమోంటోను కలెక్టర్, ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మాట్, ఆర్డీఓ స్రవంతి, ఎమ్మెల్సీ దండే విఠల్, జీసీసీ చైర్మన్ తిరుపతి, గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, నీటిపారుదల శాఖ ఎస్ఈ విశ్వ కళ్యాణ్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

